




'ఎపి జెన్కో' పరిరక్షణ ఉద్యమానికి ఏడాది

21న '365 రోజుల పోరాట సభ'



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

నేలటూరు సమీపంలోని ఎపి జెన్కోను ప్రయివేటీకరణ చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆ పరిశ్రమ గేటు వద్ద చేస్తున్న ఆందోళనలకు ఏడాది పూర్తికావస్తున్న నేపథ్యంలో ఈ నెల 21వ తేదీన నిర్వహించతలపెట్టిన 365 రోజుల పోరాట సభను జయప్రదం చేయాలని ఎపి జెన్కో జెఎసి పరిరక్షణ కమిటీ నాయకులు కోరారు. బుధవారం బాలాజీ నగర్‌లోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో ఎపి జెన్కో జేఏసి పరిరక్షణ కమిటీ నాయకులు విలేకర్లతో మాట్లాడారు. ఎపి జెన్కోను ప్రయివేటీకరించేందుకు రాష్ట్ర కేబినెట్ తీర్మానించి జనవరి 21వ తేదీకి 365 రోజులు అవుతుందన్నారు. ఈ పరిశ్రమను ప్రయి వేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ గత ఏడాది రోజులుగా ఎపి జెన్కో జెఎసి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన జరుగుతున్నా ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసం హరించుకోకుండా మొండివైఖరి అవలంభి స్తుందన్నారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేక తను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం ప్రయివేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేయాల న్నారు. అన్ని ట్రేడ్ యూనియన్లు సంయు క్తంగా జనవరి 21వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు ఏపీ జెన్కో జేఏసీ మరియు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్తు కేంద్రం ఎదుట పోరాట సభ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు, ప్రజాసంఘాలు, విద్యుత్ సంస్థలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ,సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి సి. ఎస్. సాగర్,ఎఐటీయూసీ జిల్లా నాయకులు వి .రామరాజు ఐఎఫ్‌టియు నాయకులు కే రాం బాబు, ఎఐఎఫ్‌టియు న్యూ జిల్లా నాయకులు పి .యానాదయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు , కె. పెంచలనర్సయ్య, ముత్తుకూరు మండల అధ్యక్షులు గడ్డం అంకయ్య ఎపి జెన్కో జెఎసి నాయకులు ఏ. అని ల్ ,సునీల్ కుమార్ పాల్గొన్నారు.

వైసిపిలో 'ఎయిర్ పోర్టు' రగడ..!

రామాయపట్నం పోర్టు వద్దకు మార్పు

జిల్లాకు మొండి చేయి చూపుతోన్న ప్రభుత్వం

రూ.100 కోట్లు పెట్టలేని వారు రూ. 2వేల కోట్లు పెడతారా?

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసిపి జిల్లాను పారిశ్రామిక, అభివృద్ధి పరంగా డెవలప్మెంట్ తీయడానికి సన్నాహాలు సాగుతున్నాయి. వైసిపి అధిష్టానం దీనికి కుట్ర పన్నుతున్నారని, ఇది మంచిది కాదని వైసిపిలోని కొందరు నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, కొందరు నేతలు అధిష్టానానికి తాళం వేస్తున్నారు. ఇప్పటికే కృష్ణపట్నం పోర్టు ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది. కృష్ణపట్నం థర్మల్ పవర్ స్టేషన్‌ను ప్రయివేటీకరించడానికి సన్నాహాలు చేస్తున్నారు. కోవూరు సుగర్ ఫ్యాక్టరీ పని అయిపోయింది. జిల్లాలో ఏర్పాటైన శ్రీహరికోట షార్, మేనకూరు సెజ్, శ్రీసిటి, వెంకటగిరి చేనేత, ఇలా అనేకం దూరమయ్యాయి. ఇప్పుడు దగదర్తి వద్ద ఏర్పాటు చేయడానికి సిద్ధమైన వేళ, దానిని రామాయపట్నం వద్దకు తరలించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. కృష్ణపట్నం పోర్టుకు దగ్గరగా దీనిని కేవలం రూ.100 కోట్లు ఖర్చుపెట్టి రన్‌వే, ఆఫీసులు ఏర్పాటు చేస్తే గ్రీన్‌ఫీల్డ్ పోర్టు అవుతోంది. అలాంటిది రూ.2 వేల కోట్లు పెట్టుబడులు పెట్టగలరా? అని వైసిపి నేతలే ప్రశ్నిస్తున్నారు. ఎందుకు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం తీరు కుంటున్న ప్రతి నిర్ణయం వైసిపిని ఇరుకున పెడుతోంది. అభివృద్ధికి సహకరించాల్సింది పోయి ఉన్నవాటిని ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టడం, ఇతర ప్రాంతాలకు తరలించడం జరుగుతోంది. విశాఖపట్నం తరువాత అంత వేగంగా అభివృద్ధి చెందుతుంది నెల్లూరు నగరం, నెల్లూరు జిల్లా. ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించడం లేదు. నెల్లూరు జిల్లా అంటే ఆసియాలోనే అతిపెద్ద కృష్ణపట్నం పోర్టు, దేశంలోనే సాంకేతిక కేంద్రం శ్రీహరికోట షార్, దేశంలోనే అతిపెద్ద సెజ్ శ్రీసిటి, 5,600 ఎకరాలలో మేనకూరు సెజ్, ఆసియాలోనే అతిపెద్ద పక్షుల విడిది కేంద్రం నేలపట్టు. ఇప్పుడు ఆ పరిస్థితి జిల్లాలో కనిపించడం లేదు. జిల్లాల విభజన తరువాత షార్, శ్రీసిటి, మేనకూరు సెజ్, నేలపట్టు, వెంకటగిరి చేనేత పరిశ్రమ, అంతా తిరుపతి జిల్లాకు వెళ్లింది. ఇక మిగిలింది కృష్ణపట్నం పోర్టు. 2006 తరువాత దీనిని వేగవంతం చేసి, ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేశారు. ఆప్పుడు ఆ పరిశ్రమలను ఆదానీ కంపెనీకి కట్టబెట్టారు. ఇవి కాకుండా థర్మల్ ప్రాజెక్టులు దానిని అన్ని మూతపడ్డాయి. ప్రభుత్వ ఆధీనంలోని ఏపి జెన్‌కో 24 వేల మెగావాట్లతో నేలటూరు వద్ద నిర్మించిన థర్మల్ ప్రాజెక్టును ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రభుత్వం చకచక ఏర్పాట్లు చేస్తుంది. కోవూరు చక్కెర పరిశ్రమ దాదాపు శిథిలావస్థకు చేరుకుంది. మనకంటూ చెప్పుకోదగిన జిల్లాలో ఏ ఒక్క పెద్ద ప్రాజెక్టు కనిపించడం లేదు. 'అమ్మకు అన్నం పెట్టలేని వాడు పిన్నమ్మకు పట్టుచీర పెట్టినట్టు ' 42 బెర్తులతో ఆసియాలోనే అతిపెద్ద పోర్టు కృష్ణపట్నంను ఆదానీ కంపెనీకి అప్పగించి, ఇప్పుడు రామాయపట్నంను అభివృద్ధి చేస్తామంటూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గొప్పలు చెబుతున్నారు. అందుకోసం భూమి పూజ చేశారు. దానిని వైసిపిలోని పెద్దలకు కట్టబెట్టారు. ఇది పూర్తి చేస్తారా ? లేదా అనుమానమే. జిల్లా ప్రజాప్రతినిధులు ఈ విషయంలో ఒక్క ప్రజా ప్రతినిధి సింహం మాట్లాడే సాహసం చేయడం లేదు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటే దానికి తలలు ఊపుతున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే నెల్లూరు జిల్లా చరిత్ర కాలగర్భంలో కలిసిపోతుంది.



విమానాశ్రయం ఎందుకు మార్చాలి..?

రాష్ట్రంలోనే వేగంగా అబివృద్ధి సాధించిన నెల్లూరు జిల్లాను మరింత అభివృద్ధి చేయడానికి 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జిల్లాకు విమానాశ్రయం మంజూరు చేశారు. ఎంతో అభివృద్ధి సాధించి, దేశంలోని వివిధ ప్రాంతాలు, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు పెద్దఎత్తున ప్రయాణికులు ఇక్కడ నుంచి వెళుతున్న విషయం గుర్తించారు. విమానాశ్రయం కోసం 190 కిలో మీటర్లు తిరుపతి, 180 కిలో మీటర్లు చెన్నయ్, 250 కిలోమీటర్లు విజయవాడ వెళ్లాల్సి వచ్చేది. కృష్ణపట్నం పోర్టుకు వచ్చే వ్యాపారవేత్తలు, ఇతర సరుకు రవాణా కోసం తొలుత నెల్లూరు నగరంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే వద్ద నిర్మాణం కోసం తొలుత భూసేకరణ మొదలు పెట్టారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి అన్ని నెల్లూరు ఎందుకు కొంత దూరంలో పెడితే ఇతర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని కదా అని దానిని దగదర్తి వద్దకు మార్పు చేశారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం 1350 ఎకరాల భూమిని సేకరించారు. అందుకోసం రూ.350 కోట్లు భూ సేకరణకు ఖర్చు చేశారు. 2014లో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రాగానే మిగిలిన మొత్తం చెల్లించారు. 2019 జనవరి6 అప్పటి ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం రూ.100 కోట్లు ఖర్చుచేస్తే రన్‌వే, ఆఫీసు నిర్మాణం చేస్తే సరిపోతుంది. ఇప్పుడు దీనిని రామాయపట్నం వద్దక మార్పుచేయడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. భూసేకరణ, ఇతర ఖర్చుల కోసం రూ.2 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది. ఇదే విషయంపై వైసిపి నేతల మధ్య రగడ సాగుతోంది. వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి అధికారులు, ఆపార్టీ నేతలతో గొడవకు దిగినట్లు సమాచారం. కావలి ఎంఎల్ఎ రాంరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దీనికి సపోర్టు చేయడం, ఇతర ఎంఎల్ఎలు ఎవరూ ముఖ్యమంత్రికి చెప్పకపోవడం పార్టీకి నష్టం జరుగుతుందని వైసిపి నేతలు కొందరంటున్నారు.



బ్యానర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

రహదారి భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు : వాహన చోదకులు, పాదచారులు రహదారి నిబంధనలు పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి 24 వరకు జరిగే జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో ప్రచార పోస్టర్లను, బ్యానర్లను డిఆర్ఓ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రహదారి భద్రత అందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరిని చైతన్యపరచాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఇన్‌ఛార్జి ఉప రవాణా కమిషనర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం మానవ తప్పిదాల వల్లే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇన్‌ఛార్జి ప్రాంతీయ రవాణా అధికారి మురళీమోహన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. అడిషనల్ ఎస్పి ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచల య్య, ట్రాఫిక్ డి.ఎస్.పి అబ్దుల్ సుభాని, ఆర్ అండ్ బి, పి ఆర్, ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు పాల్గొన్నారు.

సిపిఐ పోరుబాట

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజాసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీ వరకు దశల వారి కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన పోరుబాట వాల్‌పోస్టర్‌ను సిపిఐ నాయకులు ఆవిష్కరించారు. స్థానిక సంతపేట సిపిఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య హాజరై వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. వి రామరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నంది పోగు రమణయ్య, మున్వర్, మున్నా, ఆది, సర్దార్, బాదుల్లా, మధు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రూ.42 లక్షలు నగదు సీజ్

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్‌లో ఓ వ్యక్తి నుంచి రూ.42 లక్షల నగదును పోలీసులు సీజ్ చేశారు. నేర నియంత్రణలో భాగంగా బుధవారం రైల్వే పోలీసులు నగరంలోని ప్రధాన స్టేషన్‌లో సాధారణ తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో ఎటువంటి ఆధారాలు లేకుండా ఓ వ్యక్తి తన బ్యాగులో నగదు ఉండటాన్ని గుర్తించారు. ఈ సమాచారం రైల్వే డిఎస్‌పి మల్లికార్జునరావు మీడియాకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ట్రైన్స్‌లో చోటు చేసుకుంటున్న నేరాలను నివారించేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోజు తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో పినాకిని ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో రైల్వే పోలీసులు తనిఖీ చేయగా నాయుడుపేట, సూళ్లురుపేట ప్రాంతాల మధ్యలో ఓ వ్యక్తి వద్ద ఎటువంటి ఆధారాలు లేకుండా భారీ స్థాయిలో నగదును తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా నగరంలోని మండపాల వీధి ప్రాంతానికి చెందిన వాడిగా నిర్ధారణ అయిం దన్నారు. తనిఖీల్లో రైల్వే ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసాచారి, గూడూరు రైల్వే ఎస్ఐ కొండప్పనాయుడు, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు : పిల్లలను డ్రగ్స్, మద్యపానానికి దూరంగా ఉంచేందుకు అన్ని పాఠశాలలో ప్రహరి క్లబ్ లు ఏర్పాటు చేయాలని, విద్యార్థులలో మాదక ద్రవ్యాల వినియోగం పై అవగాహన పెంచడమే లక్ష్యంగా న పనిచేయాలని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి తెలియజేశారు. బుధవారం ఈ మేరకు పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. పిల్లలను డ్రగ్స్ మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా వుంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ప్రహరి క్లబ్ లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనను అనుసరించి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యుత్ ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ చార్జీల ప్రతి1పాదనలపై నేటి నుంచి మూడు రోజులపాటు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఏపీఈఆర్‌సి వారు విశాఖపట్నం నుం వర్చువల్ పద్ధతిలో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నామని ఎస్ఈ బి.వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మిగతా అన్ని డివిజన్ కార్యాలయాలలో అనగా నాయుడుపేట, గూడూరు, కావలి ఆత్మకూరు డివిజన్ కార్యాలయాలలో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక అంకమ్మ తల్లి ఆలయ పునర్ నిర్మాణం కోసం ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో లింగసముద్రం మండలం బలిజ పాలెం గ్రామానికి కీ.శే దూబిశెట్టి అంజయ్య భార్య వెంకమ్మ జ్ఞాపకార్థం అంకమ్మ గుడి దేవ స్థానంలో వారి కుమారులు దూబిశెట్టి హను మంతరావు భార్య లక్ష్మీ కామేశ్వరి, దూబిశెట్టి మధు సూదనరావు భార్య వెంకట స్వర్ణలత రూ.25,116లు విరాళంగా సంక్రాంతిని పురస్కరిం చుకుని నిర్మాణ కమిటీ సభ్యులకి అందజేశారు. యెనిమిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నారు.

పొగాకు వేలం నిర్వహణపై

అభిప్రాయాలు సేకరణ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పొగాకు వేలం కేంద్రం 27లో పొగాకు రైతుల సమావేశం బుధవారం జరిగింది. వేలం నిర్వహణ అధికారి కె. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2022-23 పొగాకు వేలం ప్రక్రియను ఎప్పుడు మొదలు పెట్టాలని రైతుల అభిప్రాయాలు కోరారు. రైతులు ఏకగ్రీవంగా ఫిబ్రవరి చివరి వారంలో గానీ, లేదా మార్చి మొదటి వారంలో గానీ వేలం ప్రారంభించాలన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - ఉలవపాడు : ఉలవపాడులో ఇటీవల కందుకూరులో నారా చంద్రబాబు పర్యాటనలో భాగంగా జరిగిన తొక్కిస లాటలో మరణించిన వరిగే చేను సంఘ గ్రామానికి చెందిన యాటగిరి విజయ కుటుంబ సభ్యులకు కందుకూరు మాజీ ఎంఎల్ఎ పోతుల రామారావు రూ. 50 వేలు చెక్కును అందజేశారు. టిడిపి సినియర్ నాయకులు ఆవుల నరసింహారావు, అమ్మన బోలు రమేష్, సి.హెచ్. హరిబాబు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని బిసి హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. సుమారు ఈ హాస్టల్లో 280 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, వీరందరూ స్నానాలకు ఉపయోగించే నీరు బయటకు పోయే మార్గం లేక సెప్టిక్ ట్యాంక్ నిండి దుర్గంలో వెదజల్లుతుందని చెబుతున్నారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి -కందుకూరు : టిడిపిని వీడి వైసిపిలో ఓగూరు గ్రామపంచాయతీ పరిధిలోని మద్దెల మల్లికార్జున, మద్దెల పోలేశ్వరి చేరారు. కందుకూరు నియోజ కవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సమక్షంలోటిడిపిని వీడి వైసిపిలో చేరినట్లు తెలిపారు. ఓగూరు వైసిపి నాయకులు చీమల రాజా పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని జి. మేకపాడులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమకానికి హాజరైన ఎంఎల్ఎ మాను గుంట మహీధర్ రెడ్డికి గ్రామస్తులు స్వాగతం పలికారు. మహిళలు, చిన్నారులు పూలు చల్లుతూ గులాబి పుష్పాలు ఇచ్చి స్వాగతం పలికారు. ప్రతి గడపలో గులాబి పువ్వు ఇచ్చిన స్వాగ తించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందాయా లేదా అని తెలుసు కునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గడపకు వెళ్లి తెలుసుకోవాలని తెలిపారని చెప్పారు. లబ్ధిదారులకు అందిన సంక్షేమ ఫలాలను వివరించారు. అనంతరం వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి ఇంటూరి సుశీల, జెడ్పీటీసీ తొట్టెంపూడి అనసూర్య, ఎంపీడీఓ పి. విజయశేఖర్, సర్పంచ్ బ్రహ్మయ్య, వైసిపి నాయకులు గంగవరపు వెంకటరావు, ఇంటూరి మాధవ, తోట్టెంపూడి శ్రీనివాసులు, నాగేశ్వర రెడ్డి, ఇంటూరి హరిబాబు, సర్పంచ్‌లు ఆవుల మాధవరావు, కుమ్మర బ్రహ్మయ్య



ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి



నెల్లూరులో...

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : టిడిపి వ్యవస్థా పకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్థంతిని పురస్కరించుకొని నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో లెజెండ్రీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ను నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అబ్దుల్ అజీజ్, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు జెడ్ శివప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య లు ప్రారంభించారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎన్టీఆర్ అంటే రాజకీయాల్లో చరిత్ర సష్టించిన మహానాయకుడు అని కొనియాడారు. పనబాక భూలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు రాజా నాయుడు, పెంచలనాయుడు, సాబీర్ ఖాన్, జలదంకి సుధాకర్, గోడ పద్మ, అల్లా బక్ష తదితరులు పాల్గొన్నారు తెలుగు జాతికి ఒక గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడు నందమూరి తారకరామారావు అని టిడిపి నగర ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి సతీమణి కోటంరెడ్డి సంధ్యా అన్నారు. నగరం నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు.

వెంకటాచలం: స్థానిక టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వల్లూరు రమేష్ నాయుడు పాల్గొన్నారు.

లింగసముద్రం : లింగసముద్రంలోని కోటయ్య సమాధి వద్ద మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్థంతిని నిర్వహించారు. నియో జకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు,మాజీ ఎంఎల్ఎ డాక్టర్ దివి శివరాం పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి వీరు పూలమాల వేసి నివాలర్పించారు. నాగేశ్వరరావు మాట్లాడారు. సభ ప్రాంగణం వద్ద అన్నదానం చేశారు. మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు, బి.నాగేశ్వరరావు,నీలం బ్రహ్మరెడ్డి,అడపా రంగయ్య, నాయబ్ జి.ప్రసాద్,పి. మాల్యాద్రి, ఆర్.మాలకొండయ్య, తోపూరిరమేష్ పాల్గొన్నారు.

కందుకూరు : ఎన్‌టిఆర్ 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంతోపాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వేల సంఖ్యలో టిడిపి నేతలు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు హాజరై నివాళి అర్పించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛారిజ ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకులు కుసుమకుమారి, పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. అక్కడి నుంచి నేతలు, కార్యకర్తలంతా ర్యాలీగా వెంగమాంబ కళ్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. ఇటీవల కందుకూరు దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 8 మంది పార్టీ కార్యకర్తల చిత్రపటాలకు నివాళు లర్పించారు. అక్కడే ఎన్‌టిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ను ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ మాట్లాడారు.



కందుకూరులో..

251 మంది రక్తదానం : ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా వెంగమాంబ కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రికార్డు స్థాయిలో 251 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు.

టిడిపిలో చేరిన 10 కుటుంబాలు

ఎన్‌టిఆర్ వర్థంతి సందర్భంగా లింగస ముద్రం మండలం చినపవని గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు వైసీపీని వీడి, ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగేశ్వరరావుతో పాటు దివి శివరాం వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

ఉలవపాడు మండలంలో.. టిడిపి వ్యవస్థా పకులు నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఉలవపాడు మండలం సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో కార్యాలయంలో జరిగినటువంటి కార్యక్ర మానికి హాజరై ఎన్‌టిఆర్ చిత్రపటానికి టిడిపి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రాజేష్ మాట్లాడారు. ఆవుల నరసింహారావు ఉన్నారు.


పొదలకూరు : పొదలకూరులోని బస్టాండు ఆవరణంలో బుధవారం ఎన్‌టిఆర్ చిత్రపటం ఏర్పాటు చేశారు. పలువురు మండల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. టిడిపి మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, పి వెంకటరత్నం నాయుడు, కోడూరు. భాస్కర్ రెడ్డి, బోగోలు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

తోటపల్లి గూడూరు : మహానేత ఎన్‌టిఆర్ అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర పేర్కొన్నారు. నరుకూరు సెంటర్లో ఎన్‌టిఆర్ 27వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఎంపీటీసీ కొణతం రఘుబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సురేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వరిగొండ చినబాబి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి పాల్గొన్నారు.



లింగసముద్రంలో...

వలేటివారిపాలెం : వలేటివారిపాలెంలోజరిగిన ఎన్‌టిఆర్‌వర్ధంతి కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దివి కొండయ్య చౌదరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాం, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఇతర నాయకులు పాల్గొన్నారు. నేకునాంపురం లో ఎన్టీఆర్ వర్ధంతి జరిగింది. బ్రహ్మం గారి చెట్టు వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గ్రామ పార్టీ అధ్యక్షులు నడిపినేని లక్ష్మీనరసింహం, మాధవరావు పాల్గొన్నారు. పోకూరులో టిడిపి, తెలుగు యువత ఆధ్వర్యంలో బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదానం చేశారు. టిడిపి నాయకులు గట్టమనేని సుబ్బారావు, లక్ష్మీ నరసింహం ఉన్నారు.




ఉలవపాడు మండలంలో..



వలేటివారిపాలెం మండలంలో..

'ఓటిఎస్'పై నిరసన

ప్రజాశక్తి- పొదలకూరు : వారంతా ప్రభుత్వ సహకారంతో ఎప్పుడో గహాలు నిర్మించుకున్నారు. గత ప్రభుత్వాలు వారికి పక్కా గహాలు మంజూరు చేస్తే వాటికి తమ రెక్కల కష్టాన్ని కలిపి సొంతిళ్లను కట్టుకున్నారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) ద్వారా రూ.10 వేలు చెల్లిస్తే రిజిస్ట్రేషన్ పత్రాలు ఇస్తాం..అంటూ కొన్నినెలల కిందట గ్రామాల్లో రెవెన్యూ, మండల పరిషత్, హౌసింగ్ శాఖల అధికారులు సం యుక్తంగా ప్రజలపై ఒత్తిడి తెచ్చి బలవంతంగా నగదు కట్టించుకున్నారు. కొంతమందికే హక్కు పత్రాలు అందించారు. ఏడాది గడుస్తున్నా నేటికీ తిరిగి ఇవ్వలేదు. మండలంలో 66 మంది లబ్ధిదారులు రూ 10 వేలును అధికారులకు చెల్లించి నెలలు గడుస్తున్న ఇంత వరకు వారికి రిజిస్ట్రేషన్ జరగలేదు.తాజాగా బుధవారం మండలంలోని ప్రభగిరిపట్నం గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ,గ్రామ పంచాయతీ మూడవ వార్డు మెంబర్ బొమ్మి పెంచల ప్రసాద్, తన తల్లి నాగభూషణమ్మ పేరుతో ఓటీఎస్ కోసం రూ 10 వేలు చెల్లించి 14 నెలలు గడుస్తున్నా అధికారులు ఓటీఎస్ పరిస్థితి గురించి తేల్చి చెప్పడం లేదని వాపోయాడు. దీంతో తాను చేసేదేమీ లేక ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు.



నిరసన తెలుపుతున్న దృశ్యం

సర్పంచ్‌కు పరామర్శ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని కూనిపాలెం గ్రామ సర్పంచ్ నవులూరి రాజా రమేష్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలు సంగమిత్ర ఆస్పత్రిలో సర్జరీ చేయించు కోవడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం రాత్రి ఒంగోలు వెళ్లి పరామర్శి ంచారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



పరామర్శిస్తున్న ఇంటూరి రాజేష్

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -కందుకూరు : ఈ నెల18వ తేదీ నుంచి 24వ తేది వరకు జరుగు జాతీయ రహదారి భద్రతా వారోత్స వాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి జాతీయ రహదారి భద్రతా వారొత్సవాల బ్యానర్‌ను బుధవారం ఆవిష్కరించారు. 2023 సంవత్సర రహదారి భద్రతా వారొత్సవ స్లోగన్ ను స్వాచత పాక్‌వాడ 2023" గా కేంద్ర ప్రభుత్వము నామకరణం చేసిందని కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ, కందుకూరు రూరల్ ఎసై ఎం శివ నాంచారయ్య, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సమస్యలను పరిష్కరిస్తా..

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు కెఏసి ప్రభుత్వ జూనియర్ కళాశాల, డీకే డబ్ల్యు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్థానని చెప్పారు.

మామిడి రైతులకు సూచనలు

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని బద్దిపూండి గ్రామంలో మామిడి రైతులకు ఉద్యానవన అధికారిణి బి జ్యోతి సూచనలు చేశారు. పూత సమయంలో వచ్చే తేనె మంచు పురుగు, సూటీమోల్ట్, బూడిద తెగులను అరికట్టు కోవడానికి 3 దఫాలుగా పురుగు తెగులు మందును పిచికారి చేయాలన్నారు. బద్దిపూడి సర్పంచ్ అనిల్ అధ్యక్షత వహించారు.

క్రికెట్ టోర్నమెంట్

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - లింగసముద్రం : సంక్రాంతిని పురస్కరించుకుని లింగసముద్రంలో యాదవ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గోకుల కృష్ణ మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా యూవి లెవన్స్ టీమ్ నిలిచింది. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో యూవి లెవన్స్, జంపాల వారిపాలెం జట్లు తలపడగా యూవి లెవన్స్ విజయం సాధిం చింది. ఈ సందర్భంగా విన్నర్‌గా నిలిచిన యూవి టీంకు పెన్నా గురవయ్య జ్ఞాపకార్థం రూ. 15116 ఆయన కూమారుడు, మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య అందజేశారు. ద్వితీయ బహుమతిని బచ్చు కృష్ణయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు మధు,మాల్యాద్రి, కొండలరావు 10116లు ప్రకటించారు. ఈ నగదు బహుమతిని కందుకూరు ఎఎంసి చైర్మన్ మేకనబోయిన శ్రీనివాసులు రన్నర్‌గా నిలిచిన జంపాలవారిపాలెం టీం సభ్యులకు అందజేశారు. మెమోటోలను డాక్టర్ రంగనాథ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందించారు. మ్యాన్ ఆఫ్‌ది సీరిస్‌గా నిలిచిన కిరిటికి యర్రారెడ్డిపాలెం సర్పంచ్ డబ్బుగొట్టు మల్లిఖార్జున అందించారు.



విన్నర్, రన్నర్ టీములకు నగదు బహుమతులు అందజేస్తున్న ఎంపిపి పెన్నా కృష్ణయ్య

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రభుత్వ భూములు, మేత పోరంబోకు భూములను కబ్జా చేస్తున్న భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జి.వెల్గోల్లి సర్పంచ్ మతాల తిరుపతమ్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆక్రమణ సంబంధిత రెవెన్యూ అధికారులు భూ ఆక్రమణదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకుని గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మతాల శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్యశాలలో సదుపాయాలు కల్పన

ప్రజాశక్తి-అల్లూరు : ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో అమరా భోప్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హిమటాలజీ ఎనలైజర్ పరికరాన్ని ప్రారంభించారు. డిప్యూటీ సివిల్ సర్జన్ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపిడిఒ శ్రీదేవి, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి సామంతల సురేష్‌రెడ్డి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, మండల ఉపాధ్యక్షులు గుమ్మడి సురేంద్ర యాదవ్, కోడూరు సాంబా కుమార్ రెడ్డి, నార్త్ ఆములూరు సర్పంచ్ షేక్ కరిముల్లా షాజహార్ తదితరులున్నారు.

విశ్వనాథ్ పర్యటనను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-కావలి : మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వై కె విశ్వనాథ్ 21వ తేదీ జిల్లా పర్యటన చేయనున్నారని, ఆ పర్యటనను మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు ఎంఆర్‌పిఎస్ నాయకులు, మాదిగ ఉద్యోగ సంఘాలు జయప్రదం చేయాలని కావలి నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లికిగుంట యేసుమణి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మహాజన పార్టీ మహిళా అధ్యక్షురాలు జకాలి, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఇల్లా వరప్రసాద్, ఎంఎస్‌ఎఫ్ స్టూడెంట్ ఫెడరేషన్ దొరబాబు, మండల కన్వీనర్ కత్తి శివయ్య పాల్గొన్నారు.

మల్లికార్జున నాయుడును అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : చంద్రా మల్లికార్జున నాయుడును వెంటనే అరెస్టు చేయాలని ఆర్‌డిఒ కరుణాకుమారికి వైసిపి ఎస్‌సిసెల్ విభాగ ప్రతినిధులు బుధవారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ జనవరి 11న పంచాయతీ పాలకవర్గ సమావేశం అప్పారావుపాలెం సర్పంచ్ సోమకుమారి ఆధ్వర్యంలో నిర్వహించగా, పంచాయతీకి సంబంధం లేని చంద్రా మల్లికార్జున నాయుడు అనే వ్యక్తి వచ్చి అధికారులను దుర్భాషలాడారని తెలిపారు. విషయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, కొప్పోలు వెంకటేశ్వర్లు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సిద్ధం పెంచల నరసయ్య, మట్టి సురేంద్రరెడ్డి, ఎర్రగుంట పెంచలయ్య, కార్యదర్శి నరసింహులు తదితరులున్నారు.

గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని ఎర్రంరెడ్డిపల్లి గ్రామంలో 10 రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి కార్తీక చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బుధవారం పలువురు వైసిపి నేతలు నాదెండ్ల రమేష్, దాసరి ఒబయ్య, గంగవరపు ప్రసాద్, ముల్లంగి శీను బహుమతులు అందజేశారు. ఉపసర్పంచ్ వెంకయ్య నాయుడు, రవికుమార్ (జిల్లా) కమిటీ సభ్యులు మాచర్ల బ్రహ్మయ్య, బాలకేశవ, కిరణ్, శ్రీకాంత్, చీమలదిన్నె మనోహర్ పాల్గొన్నారు.

దాతలకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి : దూరప్రాంత విద్యార్థులకు వాహనం ఏర్పాటు చేసిన దాతలకు అప్పసముద్రం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు బుధవారం వారికి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మోడి రామాంజనేయులు, విశ్రాంత ప్రధానాచార్యులు దాదపనేని చిన్న వెంగయ్య, పంచాయతీ ఉప సర్పంచ్ సిహెచ్.చిన్నయ్య, యుటిఎఫ్ నాయకులు ఈ.తిరుపతయ్య, కె.చంద్ర శేఖర్ రెడ్డి, షేక్ రంతుజాని, బి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాలిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, నాయబ్, దుర్గా ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ఎంఎల్‌ఎ కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గ్రామాల్లో ప్రజా సమస్యల కోసం ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, వైస్ ఎంపిపిలు కె.ప్రమీల, ఎంపిడిఒ శ్రీనివాసులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని సిద్ధనపాలెం గ్రామంలో బుధవారం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొని గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, సర్పంచ్, ఎంపిటిసి ఎకె సుందర్ రాజ్, నాయబ్ రసూల్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు కీర్తి ప్రతిష్టలు పెంచాలి

ప్రజాశక్తి-కోవూరు : 70వ అంతర్ జిల్లాల పురుషుల, మహిళల కబడ్డీ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులు జిల్లా కీర్తి ప్రతిష్టలు పెంచాలని, క్రమశిక్షణతో మేలగాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి సూచించారు. జిల్లా పరిషత్ బాలికోన్నతో పాఠశాల ఆవరణలో బుధవారం కబడ్డీ జిల్లాజట్ల ఎంపికలను ప్రారంభించారు.

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలి

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు

జిల్లా వ్యాప్తంగా నిర్మాణాలు పూర్తయిన 'టిడ్కో' ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, నెల్లూరు మున్సిపల్ మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం కావలి మున్సిపాలిటీ పరిధిలోని టిడ్కో ఇళ్లను స్థానిక సిపిఎం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ మేరకు సిపిఎం నాయకులు పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్‌"లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు కేటాయించని ఇళ్లకు వాయిదాలు కట్టాలని బ్యాంకుల నుండి లబ్ధిదారులకు నోటీసులు అందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాపలాదారులు లేక ఇళ్ల తలుపులు, ద్వారబంధ్రాలు దొంగలు ఎత్తుకెళ్తున్నారని తెలిపారు. వాటిని వెంటనే లబ్ధిదారులకు కేటాయించి వారికి నివాసం కల్పించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించకపోతే, వారికి అండగా సిపిఎం తరుపున నిలబడి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 2200 ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేసు కొని కూడా నిరుపయోగంగా పడి ఉన్నాయని తెలిపారు. 2017 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం లబ్ధిదారుల నుండి రూ.12,500, రూ.25,000, రూ.50,000, రూ.1,00,000 వంతున వసూలు చేసి ఉన్నారన్నారు. అప్పటినుండి ఇప్పటి వరకు లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించలేదన్నారు. పేదలు తాము దాచుకున్న సొమ్మును, అప్పులు చేసి కట్టినా, ఇల్లు కేటాయించకపోయినా బ్యాంకు అధికారులు మాత్రం ఒక్కరికీ రూ.9000 చొప్పున కట్టాలని నోటీసులు పంపుతూ లబ్ధిదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. లబ్ధిదారులకు వెంటనే ఇళ్లను కేటాయించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, సిపిఎం నాయకులు పెంచల నరసింహం, బోగిశెట్టి వెంకటేశ్వర్లు, కిష్టయ్య, చెన్నయ్య, బాబురావు, కోటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పాస్‌పుస్తకాలు ఇవ్వాలి

